శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రాజరాజేశ్వరి దేవి అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆరుగుంట కిషోర్‌రెడ్డి వ్యవహారించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, ముంగరశివకుమార్ తదితరులు పర్యవేక్షించారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కామాక్షితాయి సేవలో టిటిడి బోర్డు మెంబర్



శరన్నవరాత్రి ఉత్సవాల సందర్బంగా టిటిడి బోర్డు మెంబర్ క్రిష్ణమూర్తి దంపతులు మరియు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి ,ఆర్‌డిఒ ఏ మలోల శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు వారికి స్వాగతం పలికారు. అనంతరం వారి గోత్రనామాలతో పూజలు చేసి వారికి స్వామి, అమ్మవార్ల శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు ప్రమీల, ఎస్ఐ వీరప్రతాప్, పాలక మండలి సభ్యులు గుమా ్మ రఘురామయ్య, ముంగరశివకుమార్, ఎక్స్ అఫిషియా సభ్యులు ఎస్ శశిశేకర్ శర్మ, తదితరులున్నారు.

## వేదగిరిపై సంతానలక్ష్మి అలంకారం



**నెల్లూరురూరల్, సెప్టెంబరు30 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకుని నిర్వహిస్తోన్న శరన్నవరాత్రి మహోత్సవాల్లో శుక్రవారం ఆదిలక్ష్మి అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణల నడుమ శరన్నవరాత్రి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ఏర్పాట్లను ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు, సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ప్రతినిత్యం ఆదిలక్ష్మీదేవి సర్వాలంకారశోభితంగా వివిద అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారని, భక్తులు విరివిగా ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారికి విజయలక్ష్మి అలంకారం చేస్తారు.

## ఇ.శ్రీగజలక్ష్మీ దేవిగా దర్శనమిచ్చిన రాజరాజేశ్వరి



**నెల్లూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త-హరనాధపురం** నగరంలోని స్దానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం శ్రీగజలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. ఉదయం సంపుటీకరణ చండీ హోమం, అభిషేకాలు నిర్వహించిన అర్చకస్వాములు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ప్రత్యేక పూజలందుకున్న రాజరాజేశ్వరి అలాగే అష్టాదశ శక్తిపీఠాల నుండి తెప్పించిన సామగ్రితో కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించి పిఠాపురం శ్రీపురుహుతికా అలంకారం, ఉజ్జయిని శ్రీమహంకాళి అలంకారాలను నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో చైర్మన్ రత్నం జయరాం, ఈవో గిరికృష్ణ, ఆలయ ఆహ్వాన కమిటి సభ్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీగాయత్రి మాతగా శ్రీకన్యకా పరమేశ్వరి



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగరంలోని స్టోన్‌హౌస్ పేటలో భక్తుల పూజలందుకుంటున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి శుక్రవారం శ్రీగాయత్రి దేవిగా దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, జరిగాయి. సాయంత్రం అమ్మవారికి ప్రసాదాలు నైవేద్యంగా సమరి ్పంచి భక్తులకు దర్శనబాగ్యం కల్పించారు. ఆలయ గౌరవాధ్యక్షుడు ముక్కాల ద్వారకానాద్, పాలకమండలి సభ్యులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అర్చక స్వాములు భక్తులకు తీర్థప్రసాద వినియోగాలను అందించారు.

## దర్గాలో రూరల్ ఎమ్మెల్యే పూజలు



**వెంకటాచలం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మునికృష్ణమూర్తితో కలిసి కసుమూరు మస్తాన్‌వలీ దర్గాను శుక్రవారం దర్శించుకున్నారు. దర్గా ముజావర్లు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి, మునికృష్ణమూర్తికి ఘనంగా స్వాగతం పలికి సాంప్రదాయ పద్దతిలో స్వాగతం పలికారు. దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువతో సన్మానించి తీర్ద ప్రసాదాలు అందజేశారు. అయన నెల్లూరు ఆర్డీవో మాలోల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

## రంగనాధుణ్ని దర్శించుకున్న రైల్వేశాఖ బద్రతా కమీషనర్



**నెల్లూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త-హరనాధపురం** ధక్షణ మధ్య రైల్వేశాఖ బద్రతా కమీషనర్ అభైకుమార్ రాయ్ తన కుటుంబసభ్యులతో కలిసి శ్రీతల్పగిరి రంగనాధ స్వామివారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం నెల్లూరు నగరానికి విచ్చేసిన ఆయన రంగనాధస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు సా ్వమివారి దర్శనభాగ్యం కల్పి ంచారు. అనతరం అర్చకస్వాములు వేద ఆశీర్వచనాలు చేసి స్వామివారి తీర్ధప్రసాద వినియోగాలను అందజేశారు. రైల్వే డిప్యూటీ సిఆర్ఎస్ జి.శ్రీనివాసరావు, డిఆర్ఎం శివేంద్ర మోహన్, నీరజ్ అగర్వాల్, సోమేష్ కుమార్, డివి సుబ్రమణ్యం తదితరులు ఆయన వెంట ఉన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాదికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, చైర్మన్ ఇలపాక శివకుమార్ ఆచారి, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## రైల్వే అధికారులు తనిఖీ - రాకపోకలకు అంతరాయం



**కొడవలూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** మండలంలోని టపా తోపు రైల్వే గేట్ వద్ద శుక్రవారం మూడోవ రైల్వే లైను, రైల్వే అధికారులు తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా రైల్వే గేట్ మధ్యాహ్నం సుమారు 1 గంట నుండి 1:30 నిమిషాల వరకు ఎత్తక పోవడంతో, వర్షం చినుకులు కారణంగా విధి నిర్వహణలో ఉన్న అధికారులు, వాహనదారులు మరియు ప్రయాణికులు తీవర ఇబ్బందులకు గురైనారు. ఇందులో భాగంగా డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు కూడా అతని వాహనాని విడిచి కాలినడకతో రైల్వేగేట్‌ను దాటుకొని బైక్లో పోవడం జరిగింది.

# తీరు మారని రెవెన్యూ -సీతారాంపురం ఘటనతో ఉలిక్కిపాటు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** పారదర్శకత అనే పదమే రెవెన్యూశాఖలో కనపడడం లేదు..లంచం ఇవ్వనిదే ఏ పనీ జరగడం లేదు..చేయాల్సిన పనిని కూడా చేయకుండా నెలల తరబడి రెవెన్యూ అధికారులు తిప్పుకొంటుండడంతో భూసమస్యలు పరిష్కారం కాక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. విధిలేక ఆయా అధికారులు అడిగినంత లంచం ఇచ్చుకోవడమో...ఇచ్చుకోలేక కడుపుమండి ఏసీబీని అధికారులను ఆశ్రయించడమో...అదీ చేతకాకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించడమో చేస్తున్నారు. ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయాలు, ఆర్‌డిఓ కార్యాలయాలు, కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమాలకు వచ్చే అర్జీలలో సగానికిపైగా అర్జీలు రెవెన్యూశాఖకు సంబంధించినవే..అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. స్పందన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నా..స్పందనకు వస్తున్న అర్జీలను నిర్దేశించిన గడువులో పరిష్కరించాలని పదేపదే చెబుతున్నా...ఇది చాలదన్నట్లు జిల్లా కలెక్టర్ మరో అడుగుముందుకేసి డివిజన్‌స్థాయిలో..మండలస్థాయిలో ప్రత్యేకగ్రీవెన్స్ ఏర్పాటుచేస్తున్నా భూసమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. విఆర్వోల నుండి తహసీల్దార్ల వరకు ఒవైపు..సర్వేయర్లు మరోవైపు నెలల తరబడి తిప్పుకొంటుండడంతో ప్రజలు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. పట్టాభూములు,.అనువంశికభూములు ఎంతోకాలంగా తమ ఆధీనంలో వుంటూ సాగు చేస్తున్నా అధికారులు చేసిన పొరపాట్ల వల్ల రెవెన్యూరికార్డుల్లో అవి చుక్కల భూములనో..22-ఏ భూములనో..వక్ఫ్‌బోర్డు భూములనో నమోదు కావడంతో వాటిని ఆ నిషేదిత భూముల జాబితా నుండి తప్పించడానికి ఆ రైతులు భగీరథ ప్రయత్నాలు చేయాల్సివస్తోంది. ముందుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ....తర్వాత ఆర్‌డిఓ కార్యాలయం చుట్టూ..చివరగా కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణాలు చేయాల్సివస్తోంది. ఇక మ్యుటేషన్లు, అడంగల్ కరక్షన్, పట్టాదార్ పాస్‌పుస్తకాలు తదితరాలకు నెలల తరబడి వెంపర్లాడాల్సివస్తోంది. మీ-సేవాకేంద్రాల ద్వారా, సచివాలయాల ద్వారా ఆయా సేవలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్నా ఆయా అధికారుల చుట్టూ..కార్యాలయాల చుట్టూ తిరగడం మాత్రం తప్పనిసరవుతోంది. వారిని కటాక్షం చేసుకొంటేనే ఆయా సేవలు అందే పరిస్దితి ఏర్పడుతోంది. మీ-సేవాకేంద్రాలు, సచివాలయాలలో దరఖాస్తు చేసుకున్న ఆయా సేవలను నిర్దేశించిన సమయంలో చేయడమో..తిరస్కరించడమో చేయాల్సివుండడంతో ఆ రైతులు తమను కలవకపోతే ఏదో ఒక కాగితం లేదని తిరస్కరించడం చేస్తూ రెవెన్యూ సిబ్బంది-అధికారులు కాలయాపన చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనితో ఆయా రైతులు మరోసారి ఆయా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్దితి ఏర్పడుతోంది. ప్రతి పనికీ ఓ రేటు నిర్దేశించడంతో ఆ రేటు సమర్పించుకోనిదే పని కాని పరిస్థితి దాదాపుగా జిల్లాలోని అన్ని మండలాల్లో కనపడుతోంది. అడిగినంత డబ్బులు ఇచ్చినా పనులు కాకపోతుండడం కొన్ని మండలాల్లో కనపడుతోంది. లంచాలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుపడుతున్నా...ఆరోపణలు రాబడి జిల్లా కలెక్టర్‌చే సరెండర్ అవుతున్నా...సస్పెన్షన్‌కు గురవుతున్నా రెవెన్యూశాఖ తీరులో మార్పు రాకపోవడం సర్వత్రా విమర్శలకి తావిస్తోంది.

# గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఆత్మకూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. ఆత్మకూరు మండలం వాసిలి గ్రామంలో శుక్రవారం ఆయన ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో దీర్ఘకాలికంగా ఉన్న గ్రామసమస్యలను, ప్రతి కుటుంబంలో ఉన్న వ్యక్తిగత సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత ్వం కార్యక్రమం వేదికగా ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భారతదేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ఈకార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. ప్రజలవద్దకే పరిపాలన తీసుకురావాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి దేశంలోనే ఒక సంచలనానికి కేంద్ర బిందువయ్యారన్నారు. ఆంధ్రరాష్ట్రంలో అమలుజరుగుతున్న పలు పథకాలను పరిశీలించేందుకు ఇతర రాష్ట్రాల నుండి ఉన్నతాధికారుల బృందం వస్తున్నారని దీన్ని బట్టి భారతదేశ చరిత్రలో జగన్మోహన్‌రెడ్డి పేరు ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. గ్రామాల్లోని ప్రతి కుటుంబం వారు తమకున్న సమస్యలను వాలంటీర్లు, నాయకుల ద్వారా తమ దృష్టికి తేవాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలన్నింటినీ ప్రాధాన్యతాక్రమంలో పరిష్కారం చేస్తారన్నారు. వాసిలి గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం నుండి ఆ కుటుంబాలకు సంబంధించిన లబ్ధిగురించి తెలిపారు. అనంతరం వాసిలి గ్రామంలో నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఆత్మకూరు జడ్పీటిసి సభ్యులు పెమ్మసాని లక్ష్మీప్రసన్న, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంఇఒ నజీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవు



**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** సచివాలయాల లక్ష్యాలను అధిగమిస్తూ అంకితభావంతో, చిత్తశుద్ధితో పనిచేయకపోతే చర్యలు తప్పవని కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ శీనానాయక్ హెచ్చరికలు చేశారు. కావలి పట్టణంలోని వెంగళరావునగర్, ఇందిరానగర్, వైకుంఠపురం తదితర సచివాలయాలను శుక్రవారం ఆర్డీవో శీనానాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. చోటుచేసుకుంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఆధార్ సీడింగ్‌పై బిఎల్‌వోల నుంచి వివరాలు సేకరించారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ సచివాలయాల లక్ష్యాలను ఛేదించాలన్నారు. ప్రజలకు జవాబుదారితనంగా వుండాలన్నారు. ఆర్డీవో వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## రిజిస్టర్ కాని ఏఆర్‌టి, సరోగసి క్లినిక్స్ సీజ్ చేస్తాం



**నెల్లూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వ ఆదేశాల మేరకు నేషనల్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోనటువంటి ఏఆర్‌టి/ సరోగసి క్లినిక్స్‌ను సీజ్ చేయనున్నామని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య తెలిపారు. శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న ఆయన ఛాంబర్‌లో పెంచలయ్య మాట్లాడుతూ నిర్దేశించిన రుసుము చెల్లించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఏఆర్‌టి సెంటర్‌లు రిజిస్టర్ చేసుకుని ఉంటే ప్రస్తుతం దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు అప్లికేషన్స్‌ను నేషనల్ రిజిస్ట్రీ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని 10వ తారీఖులోపు అప్‌లోడ్ చేయాలన్నారు. ఏదైనా ఏఆర్‌టి సెంటర్‌ను క్యాన్సిల్ చేయాలనుకుంటే ఆ సంస్థల యాజమాని అండర్‌టేకింగ్ లెటర్‌ను జిల్లా కార్యాలయం నందు ఫైల్ చేసి రాష్ట్ర కార్యాలయానికి తెలపాలన్నారు.

# డెయిరీ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషిచేయాలి



**నెల్లూరు, సెప్టెంబరు30 ప్రభాతవార్త-విద్య** విజయాడెయిరీ అభివృద్దికి రైతులు, సొసైటీ అధ్యక్షులు, సభ్యులు, సిబ్బంది అందరూ సమిష్టిగా కృషిచేయ్యాలని డెయిరీచైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక వెంకటేశ్వరపురం విజయాడెయిరీలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాటా ్లడారు. తొలుత నూతనంగా ఎన్నికైన ముగ్గురు పాలకమండలి డైరెక్టర్లు ఆనం వెంకటశేషారెడ్డి, ఉప్పు అంకయ్య, ఏలూరు మాల్యాద్రిలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతు కరోనా సమయంలో డెయిరీ ఆర్థింగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. దీనిని అధిగమించి గాడిలోపెట్టేందుకు డెయిరీ నూతన ఆదాయ వనరులను పరిశీలిస్తుందన్నారు. నూతన ఉత్పాదన ల తయారీ, పాలు, పాల పదార్థాల విక్రయాల శాతం పెంపు, రెతులకు అవగాహన కల్పించి తద్వారా పాల సేకరణ పెంచటం వంటి వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. ప్రభుత్వ సహాయంతో నూతన యంత్ర సామాగ్రి కొనుగోలుకు ప్రతిపాధలను పంపిచటం జరిగిందన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.కృష్ణమోహన్ మాట్లాడుతు 2022-2023 సంవత్సరంలో బడ్జెట్‌ను సమావేశంలో ఆమోదించ టం జరిగిందన్నారు. సంస్థ ఆరి ్ధకంగా ఇబ్బందుల్లో ఉన్నా ఉద్యోగుల జీతాలు వంటివి చెల్లిస్తునా ్న మన్నారు. సొసైటీలో సభ్యులకు అవగామన కల్పించి పాల సేకరణను పెంచేందుకు చర్యలు తీసు కున్నామని, విక్రమాలు పెంచేందుకు నగరంతో పాటూ జిల్లాలోని ఔత్సాహికులనుండి పార్లర్స్ నిర్వహణకు దరఖాస్తులు కోరటం జరిగిందన్నారు. ఇప్పటికే నగరంలో అనేక ప్రాంతాల్లో డెయిరీ నూతన విక్రయకేంద్రాలను ఏర్పాటుచేశామని పేర్కొన్నారు. పాలకమండలి డైరెక్టర్లు, చిల్లకూరుసుధీర్‌రెడ్డి, ఇసనాకసునీల్‌రెడ్డి, తలచీరు సుబ్బరాయుడు, అన్నం వరదారెడ్డి, డెయిరీ అకౌంట్స్ మేనేజర్ కృష్ణమోహన్, సిబ్బంది శివయ్య, పాల్గొన్నారు.

## తూర్పురాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, సెప్టెంబరు30 ప్రభాతవార్త-విద్య** వైకాపా పార్టీ తూర్పు రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నగరానికి చెందిన కృష్ణచైతన్య విద్యాసంస్థల అధినేత, రెడ్‌క్రాస్ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ని రాష్ట్ర ముఖ ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చేశారు. ఈమేరకు ఆపార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటనను విడుదల చేసింది. కృష్ణచైతన్య విద్యాసంస్థల అధినేతగా ఆయన వందలమంది పేద విద్యార్ధులకు ఉచిత విద్యను అంధించి వారి అభివృద్దికి బాటలు వేశారు. అలాగే రెడ్ క్రాస్‌చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి వందల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ సేవా తర్పరునిగా ఖ్యాతి గాంచారు. కరోనా సమయంలో లాక్‌డౌన్‌లో చిక్కుకున్న వందలమంది నిర్వాసితులకు బోజనవసతి కల్పించటం, కోరోనా బాధితులకు చికిత్సకోసం ఆక్సిజన్ పరికరాలు ఉచితంగా సమకూర్చటం, వికలాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ చేయించటం, క్యాన్సర్‌హాస్పిటల్ ద్వారా బాధితులకు వైద్యాన్ని తక్కువ దరలకు అందిచటంతోపాటూ మరెనో ్న గుప ్త దానాలు చేసి అందరి మన్ననలకు ఆయన అందుకున్నారు. విద్యావంతుడు, సామాజిక, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే చంద్రశేఖర్‌రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించటం పట్ల పలువురు పుర ప్రముఖులు, ఉపాధ్యాయసంఘాల నాయుకలు, విద్యార్థి సంఘ నాయకులు, వైకాపా పార్టీ నాయకులు, ఆయా కళాశాలల సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయసంఘ నాయులు మాట్లాడుతు మనసున్న వ్యక్తి చంద్రశేఖర్‌రెడ్డిని ఎమె ్మల్సీ గా గెలిపించుకుంటామని స్పష్టంచేశారు.

## కోళ్ల వ్యర్థాలు వేయడం నిషేదం



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** చేపల గుంటల్లో కోళ్ల వ్యర్థాలు వేయడం వలన పర్యావరణం పూర్తిగా కలుషితమవుతోందని , ఈ కారణంగా వాటిని వేయడం నిషిద్ధమని వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వరరావు తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో చేపల గుంటలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆ గుంటల్లో కోళ్ల వ్యర్థాలను వేయడం పట్ల ఆ గుంటల యాజమానిని తీవ్రంగా మందలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోళ్ల వ్యర్థాలకు సంబంధించిన వాహనాలు రాకుండా ఒక ప్రత్యేక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో రెవెన్యూ, పోలీస్, మత్స్యశాఖ, రవాణా శాఖ అధికారులు ఉంటారన్నారు. ఎక్కడైనా ఈ కోళ్ల వ్యర్థాల వ్యాను వస్తుంటే దానిని సీజ్ చేసే అధికారం ఈ బృందంకు ఉంటుందన్నారు. ప్రజలు కూడా వీటిపై నిఘా పెట్టి తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కరోనా కష్టకాలంలో పారిశుధ్యో కారి ్మకులు ఏసిన సేవలు ఎనలేనివని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరులోని గుమ్మలదిబ్బ గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కోవూరు పంచాయతీలో పనిచేస్తున్న 66 మంది పంచాయతీ కార్మికులకు పంచాయతీ ద్వారా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు చేస్తున్న సేవలు నిరుపమానం అని అటువంటి వారిని సన్మానించడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కిషోర్ సింగ్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు కె. మల్లికార్జున, కె. ప్రసాద్, చిరంజీవి, అంజన్‌రావు, విజయసేనారెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పి. విజయరెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఏఈలు భాస్కర్‌రెడ్డి, జగదీష్, డీఈ హౌసింగ్, జగదీశ్వరి, డీఈ ఆర్‌డబ్ల్యూఎస్ లీలాప్రకాష్, ఏపీఎం వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ విజయమ్మ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, జుబేర్ బాషా, శివకుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చాల్సిందే

**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చి వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీగా మార్చినందుకు నిరసనగా కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచనల మేరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక ఎన్జీవో కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ముచ్చి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దీక్షలో కూర్చొన్నారు. వీరందరినీ కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి పూలమాలతో సత్కరించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యను ప్రతి ఒక్కరూ నిరసిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనివాసులు, వెంకట్, సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ



**వలేటివారిపాలెం సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ప్రజాసమస్యలు పరిష్కరించడంలో కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి పట్టువదలని విక్రమార్కుడని మరొకసారి రుజువుచేశారని స్థానిక జెడ్పీటీసీ ఇంటూరి భారతి అన్నారు.ఇందులో భాగంగానే ఇటీవల గడపగడప కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో దివ్యాంగ సోదరులకు ఇచ్చిన హామీ మేరకు అనతికాలంలోనే పెద్దలు స్థానిక శాసనసభ్యులు ఎం.మహీధర్‌రెడ్డి భాదితుల సహాయార్థం ట్రైసైకళ్లును ఎంపీడీవో రఫీక్ అహ్మద్‌కి అందచేసినట్లు ఆమె తెలిపారు.మండలపరిషత్ కార్యాలయప్రాంగణంలో ఎంపీపీ మౌనిక అధ్యక్షతన పలువురు దివ్యాంగులకు ట్రైసైకళ్లు పంపిణీచేశారు.ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ గడపగడప కార్యక్రమంలో పలువురు దివ్యాంగులు ట్రైసైకళ్ల లేని ఇబ్బందులును స్థానిక శాసనసభ్యులు మహీధర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు.ఇందుకు స్పందించిన గౌరవ ఎమ్మెల్యే పట్టువదలని విక్రమార్కుడులా ఒక్కొక్కటి సుమారు రూ.7వేలు విలువచేసే ఆరు ట్రైకళ్లను బాధితుల సహాయార్థం ఎంపీడీవో రఫీక్ అహ్మద్‌కి అందచేసినట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ఎంపీడీవో ఆధ్వర్యంలో వీటిని స్థానిక ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతిల చేతులు మీదుగా లబ్దిదారులైన అయ్యవారిపల్లెకి చెందిన మద్దులూరి పెదమాలకొండయ్య,వలేటివారిపాలెంకు చెందిన గౌడపేరు ఆనందరావు,పోలినేనిచెరువుకి చెందిన కొత్తకోట మాలకొండయ్య,ఆలంపూరి మాలకొండయ్య,ఆవుల మాలకొండయ్య,ఆవుల కుమారస్వామి,నూకవరంకి చెందిన కృష్ణమూర్తి అను వారలకు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుందరమ్మ,ఈవోఆర్డీ సుమంత్, ఎంపీటీసీ అనుమోలు రవీంద్ర, వరమ్మ, వైసీపీ సీనియర్ నేతలు ఇంటూరి హరిబాబు,అనుమోలు వెంకటేశ్వర్లు,పరిటాల వీరాస్వామి,యాళ్ల కిషోర్, పెగడా వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి వేణుగోపాలరెడ్డి, కార్యదర్శులు రవికుమార్,సర ్పంచ్‌లు దేగా బుజ్జి, వింజం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## లింగపాలెంలో పారిశుధ్యచర్యలు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** మండలంలోని లింగపాలెం పంచాయతీలోని రోళ్లపాడులో గురవారం ప్రత్యేక పారిశుధ్యచర్యలు చేపట్టారు. స్థానిక సర్పంచ్ పి.కొండమ్మ ఆధ్వర ్యంలో కార ్యదర్శి గట్టమనేని రాంబాబు డ్రైనేజి సమస్య పరిష్కారానికి కృషిచేశారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ దోమల ఉత్పతి వలన వైరల్ జ్వరాలు ప్రభలే ప్రమాదం ఉందన్నారు. వీటి నివారణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈవోఆర్డీ సుమంత్ మాట్లాడుతూ అపరిశుభ్రత శారీరక,మానసిక రుగ్మతలకు దారితీస్తుందని, తద్వారాఅనేక కష్టనష్టాలు ఎదురవుతాయని వివరించారు.కావున గ్రామస్తులంతా వ్యర్ధపదార్థాలను మురికికాలువుల్లో వేయరాదని కోరారు. పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు గ్రామప్రజలు పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

## సి.సి కెమెరాలపై అవగాహన



**కొండాపురం,సెప్టంబర్30,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కొండాపురంలో శుక్రవారం ఎస్.ఐ ఎస్.కె ఖాజావలి నాలుగు రోడ్ల కూడలిలో షాపుల యజమానులకు గ్రామస్తులకు ఇక్కడ ఏర్పాటుచేస్తున్న సి.సి కెమేరాలపై అవగాహన కల్పిస్తు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.గ్రామంలో అప్పుడపుడు దొంగతనాలు జరుగుతున్నాయి కనుక వాటిని నివారించేందుకు సి.సి కెమేరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు . ప్రజలందరూ ఈకెమేరాలపై నిఘావుంచి ఎవ్వరు వాటిని ధ్వంసంచేయకుండా కాపాడుకుంటే నేరస్తుల్ని వెంటనే పట్టుకునేందుకు అవకాశాలు వుంటాయన్నారు.

## 153జతల యూనిఫాం పంపిణి



**కొండాపురం,సెప్టంబర్30,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కొండాపురంలో వున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రథమ,ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న విద్యార్ధినీ విద్యార్ధులకు 153జతల దుస్తులు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీహరి ఉచితంగా శుక్రవారం పంపిణీచేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్ధినీ,విద్యార్ధులు క్రమశిక్షణతో మెలగాలంటే ఒకే రకమైన యూనిఫాం అవసరమని గుర్తించి తమ స్వంత నిధులతో దుస్తులు పంపిణీచేయడం జరిగిందన్నారు.కళాశాలలో మంచి ప్రవర్తన,మంచి విద్యాభోదన అందాలంటే విద్యార్ధులందరికి ఒకేరకమైన దుస్తులు వుంటే బేధాభిప్రాయాలు లేకుండా అందరూ సమానంగా మంచి విద్యను అభ్యసిస్తారన్న నమ్మకంతో దుస్తులు పంపిణీచేయడం జరిగిందన్నారు.అనంతరం కొండాపురం ఎస్.ఐ ఎస్.కె ఖాజావలి మాట్టాడుతూ మీతల్లి,దండ్రులు మీమీద ఎన్నో ఆశలు పెట్టుకొని కళాశాలకు పంపడం జరుగుతుందన్నారు.మీరు మీకన్న తల్లి,దండ్రుల కలలను నెరవేర్చాలంటేబాగా కష్టపడి చదివి ఉన్నతశిఖరాలకు ఎదగాలన్నారు.ఈకార్యక్రమంలో మెంటా సుధాకర్,ఉపాద్యాయులు,విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోని డీ కొట్టిన బైక్



**కొడవలూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని డిసిఎల్ ఫ్యాక్టరి వద్ద శుక్రవారం ఆటోని ఢీ కొట్టిన బైక్, బైక్ పై పయనిస్తున్న మానేగుంటపాడు గ్రామానికి చేందిన బీమాతాటి బాబు అనే వ్యక్తికి, కుడితిపాలెం గ్రామానికి చెందిన దొడ్ల శ్రీనివాసులుకి స్వాల్పగాయాలు, గాయపడిన వారిని స్థానికుల సహాయంతో 108 వాహనములో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## మూఢ నమ్మకాల బారినపడి మోసపోవద్దు



**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** మూఢ నమ్మకాల బారినపడి ప్రజలు మోసపోవద్దని జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. కావలి పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డాక్టర్ బెజవాడ మాట్లాడారు. అల్లూరు గ్రామంలో మూడు నెలలు నిండిన గర్భిణీకి ముక్కులో పసురు వేయడం ద్వారా మగ శిశువు జన్మిస్తారన్న ప్రచారం జరుగుతోందన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో పురోగతి సాధిస్తున్న నేటి పరిస్థితులలో అశాస్త్రీయమైన మూఢాచారాలు సమాజానికి చేటు కల్గిస్తాయన్నారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న జనవిజ్ఞాన వేదికకు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెవివి కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, సహాయ కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా,శ్రీకర్ల వెంకయ్య, కార్యవర్గ సభ్యురాలు చాకలకొండ శారద తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు కుట్టుమిషన్ వితరణ



**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లో నివసిస్తున్న చంద్రకళ అనే నిరుపేద మహిళకు స్వయం జీవనోపాధి కోసం కావలి అంబికా మెడికల్ నిర్వాహకులు మామిడి నితిన్‌కుమార్, నిఖిల స్వీయ నిధులతో కుట్టు మిషన్‌ను వితరణ చేశారు. కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శుక్రవారం ఈ నిరుపేద మహిళకు కుట్టు మిషన్‌ను అందజేశారు. మామిడి నితిన్‌కుమార్ దంపతుల కుమారుడు యం.హన్విత్ మొదటి పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ కుట్టుమిషన్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, కుట్టు శిక్షణా ట్రైనర్ షేక్ ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు చామదలలో సచివాలయ సముదాయం ప్రారంభం

**జలదంకి,సెప్టంబర్30,ప్రభాతవార్త:** జలదంకి మండలం చాయదలలో శనివారం సచివాలయ సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఎం.పి.డి.ఒ ఆదినారాయణ తెలిపాడు.ఉదయం 9గంటలకు జరిగే ఈఉత్సవంలో జిల్లాకలెక్టర్ చక్రధర్‌బాబు,ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి చంద్రశేఖరరెడ్డి పాల్గొని తమ చేతులు మీదుగా ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు కావున అదికారులు అనదికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాని ఆయన కోరారు.

## శ్రీలలితా త్రిపుర సుందరిగా అంకాళ పరమేశ్వరీ

**రాపూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** దసరా శరన్నతరాత్రి ఉత్సవాలలో భాగంగా వేపినాపి గ్రామదేవత అయిన పోతుకొండ అంకాళ పరమేశ్వరీ దేవి శ్రీలలితా త్రిపుర సుందరిదేవిగా శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. పెద ్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.లలితాత్రిపుర సుందరి అలంకారంలో ఉన్న అంకళాపరమేశ్వరీ దేవిని దర్శించుకొని ప్రజలు పరవశించారు. భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశరు.



## సరస్వతీ దేవిగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు

**రాపూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ఉత్సవాలలో భాగంగా రాపూరులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి సన్నిధిలో శుక్రవారం అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించి సాయింత్రం దేవి ఖడ్గమాల,లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.



## గజలక్ష్మీ దేవిగా ఆదిలక్ష్మీ అమ్మవారు

**రాపూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెంచలలక్ష్మీ నరసింహస్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు శరణవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గజలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం అమ్మవారికి ప్రత్యేకంగా పూజా కార ్యక్రమాలు నిర్వహించి ఆస్థాన సేవ నిర్వహించారు. సాయింత్రం అమ్మవారికి గజలక్ష్మీ అలంకారం నిర్వహించి పూజలు చేశారు .ఈకార ్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్ను తిరిపాల్‌రెడ్డి, ఇఒ. జొల్లు వెంకటసుబ్బయ్య,పలువురు పాలక మండలి సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గోన్నారు.



## పెన్నా డెల్టాకు నీటి విడుదల

**అనంతసాగరం, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** కురుస్తున్న వర్షాలకు మండలంలోని సోమశిల జలాశయానికి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. శుక్రవారం సాయంత్రానికి 34వేల క్యూసెక్కులు వరదనీరు జలాశయానికి వచ్చిచేరుతుండగా ప్రాజెక్ట్ అధికారులు 11క్రస్ట్‌గేట్ల ద్వారా 15వేల క్యూసెక్కుల వరదనీటిని పెన్నా డెల్టాకు విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయంలో 70టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్.కె.ఎఫ్ఎఫ్‌సి కెనాల్ ద్వారా 3వేల క్యూసెక్కులు, పవర్‌టర్నల్ ద్వారా 2500 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు.

## మాజీ సైనికుల పిల్లలకు ఉపకార వేతనాలు

**నెల్లూరుటౌన్,సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** దేశరాజధాని న్యూఢిల్లీ కేంద్రీయ సైనికబోర్డు అందిస్తున్న ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు(ఉన్నత విదా ్య కోర్సులు)2022-23 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరము చదువుతున్న మాజీ సైనికుల పిల్లలకు ప్రధాన మంత్రి ఉపకార వేతన పథకం ద్వారా ఉపకార వేతనములు పొందుటకు డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్లూ ్య.కెఎస్‌బి.జివోవి.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నెల్లూరుజిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.శ్రీరమేష్ కోరారు.30-11-2022 లోపు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.వివరాలకు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం నెల్లూరు నందు గాని 0861-232819కు గానీ సంప్రదించాలని కోరారు.

## ముఖ్యమంత్రి అభద్రతా బావంతో మైండ్‌గేమ్ ఆడుతున్నారు

**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభద్రతా బావానికి లోనై మైండ్‌గేమ్ ఆడుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యేల సమావేశంలో జగన్‌రెడ్డి 175కి 175 సీట్లు ఎందుకు రావని అభద్రతకు లోనై ఎమ్మెల్యేలతో మైండ్ గేమ్ ఆడుతున్నారని దుయ్యబట్టారు. 2019 ఎన్నికలలో గాలి వీయడంతో అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేయడంతో వైసిపి పార్టీకి 151 ఎమ్మెల్యేలు గెలిచారన్నారు. అయితే ఇంత పెద్ద మెజార్టీ సాధించిన జగన్‌రెడ్డి అభివృద్ధిని విస్మరించారన్నారు.ఈ ప్రభుత్వ మూడున్నర సంవత్సరాల పరిపాలన అస్తవ్యస్తంగా మారడంతో పాటు ప్రజలను దగా చేసిందన్నారు. దాదాపు 20 లక్షల మంది భవన కార్మికులకు ఇసుకను అందించకుండా బాగా ధరలు పెంచారన్నారు. నిర్మాణ రంగం నడ్డివిరిచారన్నారు. దీంతో భవన కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. ఐదు లక్షల మంది ఉద్యోగులకు సరైన పిఆర్సీ ఫిట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేయకుండా ఉద్యోగుల కన్నెర్రకు గురయ్యారన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు హామీ మేరకు ఉద్యోగాలు ఇవ్వకుండా సియం మోసం చేశాడన్నారు. రైతు భరోసా పేరుతో డబ్బులు సక్రమంగా ఇవ్వకుండా రైతులను మోసం చేశారన్నారు. ప్రతి వర్గాన్ని మోసం చేసిన జగన్‌రెడ్డికి ఈసారి ఎన్నికలలో 175 సీట్లు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. ప్రజలు మోసపోవద్దన్నారు. రానున్న ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలన్నారు.

## వంటేరు స్వీయనిధులతో జంగిల్ క్లియరెన్స్

**జలదంకి,సెప్టంబర్30,ప్రభాతవార్త:** కావలి మాజీ శాసనసభ్యుడు,వైఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటి సభ్యు లు వంటేరు.వేణుగోపాలరెడ్డి చొరవతో ఆయన సొంత పంచాయతీ అయిన జలద ంకి మండలం బ్రాహ్మణక్రాక రూపు రేఖలు మారుతున్నాయి.మోడల్‌పంచాయతీగా తీర్చిదిద్దుతామన్న హామీమేరకు ఆయన ఇప్పటికే గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ, వీధిలైట్లు తదితరాలపై దృష్టి పెట్టి పూర్తిచే యించారు. తాజాగా గ్రామ పాత అరుందతీవాడ వాసుల విజ్ఞప్తిమేరకు శుక్రవారం ప్రాధమిక పాఠశాల, స్మశాన స్థలానికి వెళ్ళే మార్గంలో తన స్వీయ నిధులు వెచ్చించి జంగిల్ క్లియరెన్స్‌కు చర్యలు తీసుకున్నాడు.కంపచెట్లతో ఆమార్గం కుచించుకుపోయి రాకపోకలకు ఇబ్బందింకరంగా తయారైవుంది.దీంతో కాలనీవాసులు వంటేరును కలసి సమస్యను ఆయన దృష్టికి తీసుకుపోయారు.వెంటనే స్పందించిన ఆయన తీరుపై గ్రామంలో ఎంతగానో కొనియాడుతున్నారు.

## ఈక్రాప్ అవకతవకలపై శాఖాపరమైన విచారణ

**చిట్టగుంట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో శుక్రవారం నాలుగు ఆర్‌బికె పరిధిలో ఈక్రాప్ అవకతవకలపై జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల బృందం శాఖాపరమైన విచారణ చేపట్టింది. మండలంలో కోవూరుపల్లి, జువ్వలదిన్నె, బోగోలు బిట్ 3, తాళ్ళూరు రైతు భరోసా కేంద్రాలలో ఈక్రాప్‌లో అవకతవకలు జరిగి నలుగురు గ్రామ వ్యవసాయ సహాయ కార్యదర్శులను ఇటీవల సస్పెండ్ కూడా చేశారు. దానిపై సమగ్ర విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు సంబంధిత ఉన్నతాధికారి చెప్పారు.

## పేదల పక్షపాతి ప్రభుత్వం

**ఆత్మకూరు,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** ఆత్మకూరు ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన 3వ విడత చేయూత కార్యక్రమానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలు ఆర్థికంగా మహిళలు ఎదగాలని,అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కష్టపడుతూ పేదల పక్షపాత ప్రభుత్వంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ చేయూత ద్వారా పొదుపు మహిళలకు 70కోట్ల రూపాయలను మంజూరు చేశారని, జిల్లాలో 700కోట్లు మంజూరు కాగా రాష్ట్రంలో 20వేల కోట్లు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. తాను చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రలో 3600ఇలోమీటర్లు దాదాపు 2కోట్ల మంది ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ దిగ్విజయంగా పూర్తి చేశారన్నారు. నాడు అన్నిరంగాల్లోని ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని నేడు వారి సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలనే మహోన్నత సంకల్పంతో 2.40లక్షల కోట్లు సంక్షేమానికి వెచ్చిస్తున్నా రన్నారు. పేదరికంతో పిల్లలు బడిమానివేయకూడదనే మంచి ఉద్దేశంతో అమ్మఒడి, జగనన్న గోరుముద్దలు, నాడు-నేడు తో పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో 99శాతం మంది పిల్లలు చదువుకుంటున్నారన్నారు. వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆయన నిధులు మంజూరు చేశారన్నారు. ఈసందర్భంగా 1561మంది పొదుపు మహిళలకు2.92కోట్ల రూపాయల వైఎస్ చేయూత నమూనా చెక్కును మహిళలకు అందజేశారు. ఈసందర్భంగా మహిళలు,వైసిపినాయకులు,అధికారులుఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిరెడ్డి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపినాయకులు, పొదుపు సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందించకుంటే పోరాటమే

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన న్యాయమైన సమస్యలను కూడా పరిష్కరించడం లేదని.వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల కు ముందు ఉద్యోగులకు సంబంధించి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందడుగు వేయడం లేదని రాష్ట్ర ఎన్‌జిఒ సంఘ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు పేర్కొన్నారు. నెల్లూరుజిల్లాలో ఉద్యోగులు హౌసింగ్ సొసైటీగా ఏర్పడి ఇండ్ల స్థలాల కోసం కట్టిన డబ్బులు ఆయా స్థలాలు ఇవ్వని నేపథ్యంలో తిరిగి చెల్లించే ప్రక్రియ శుక్రవారం దర్గామిట్టలోని ఎన్‌జిఒ హోమ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరయిన ఏపిఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా వ్యవహరించడం లేదన్నారు. ప్రభుత్వతీరుతో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్న ఆయన న్యాయమైన ఆయా సమస్యలను పరిష్కరించకపోతే పోరాటానికి దిగుతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ తదితరాలు సంవత్సరాలు గడుస్తున్నా రావడం లేదన్న బండి శ్రీనివాసరావు ఉద్యోగి చనిపోతే తక్షణమే ఇవ్వాల్సిన మట్టిఖర్చులు కూడా సకాలంలో ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు సీపీఎస్ రద్దు చేయాలన్న ఆయన పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలన్నారు. అదేవిధంగా ఒప్పంద ఉద్యోగులను అందరికీ కాలయాపన చేయకుండా వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. ఇక ఆర్‌టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన నేపథ్యంలో వారికి రావాల్సిన రాయితీలన్నింటినీ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఉద్యోగుల ఆరోగ్యభద్రతకు సంబంధించిన ఈహెచ్‌ఎస్‌ను ఖచ్చితంగా అమలుచేయాలన్న ఎన్‌జిఒ రాష్ట్రసంఘ నేత న్యాయమైన ఈ డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. **కలెక్టర్ చొరవతోనే డబ్బులు వెనక్కి..**సమావేశంలో పాల్గొన్న ఏపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులైన మన్నేపల్లి పెంచలరావు-నాయుడు వెంకటస్వామి, జిల్లా హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, చిన్న అంకయ్యలు మాట్లాడుతూ ఇండ్లస్థలాల కోసం 13 సంవత్సరాల క్రితం ఉద్యోగులు కట్టిన రూ. 1.18 కోట్లరూపాయలు జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు చొరవతోనే వెనక్కి రావడం జరిగిందన్నారు. సుమారు రెండువేల మంది ఉద్యోగులకు చెందిన ఈ డబ్బులను వారికి చెక్కుల రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. చివరి సభ్యుడి వరకు అందరికీ డబ్బులు చెక్కుల రూపంలో అందజేస్తామన్న వారు ఈ విషయంలో ఎవరూ ఎటువంటి అనుమానాలకు గురికావద్దన్నారు. అందరు సభ్యుల ఫోన్ నెంబర్లు తమ వద్ద వున్నాయన్న జిల్లా ఎన్‌జిఒ సంఘనేతలు అందరినీ పిలిచి మరీ చెక్కులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్‌జిఒ సంఘనేతలు కొందరు ఉద్యోగులకు చెక్కులను అందజేశారు. కాగా ఈ కార్యక్రమంలో ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీశివారెడ్డి, కార్యదర్శి మెట్టుకూరు సుబ్బారెడ్డి, జిల్లా సంఘ బాధ్యులయిన నాగిశెట్టి గిరిధర్, లక్కాకుల పెంచలయ్య, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, గొలగమూడి రమేష్, ఈదూరు కరుణమ్మ, నల్లగొండ్ల మదుబాబు, కడెం రాజేంద్రప్రసాద్, ఈదూరు విజయకుమార్, తుమ్మల చంద్రశేఖర్, ఎంవీసువర్ణకుమారి, కే.స్వర్ణలత, రామకృష్ణారెడ్డి, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆందోళ వద్దు

**ఆత్మకూరు,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** ఆత ్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి సమీపంలో నిర్మించనున్న అల్లాయ్స్‌ఫ్యాక్టరీ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అజెండాలో పొందుపరచిన 7అంశాలను కమీషనర్ ఎం.రమేష్‌బాబు చదివి వినిపించారు. వాటికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈక్రమంలో కొందరు సభ్యులు వెంకట్రావుపల్లి వద్ద నిర్మిస్తున్న అల్లాయ్స్ ఫ్యాక్టరీ గురించి అజెండాలో చేర్చి చర్చించకపోవడం ఆఫ్యాక్టరీ వల్ల భవిష్యత్ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయనే విషయాల గురించి లేవనెత్తారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వారి సందేహాల గురించి మాట్లాడుతూ 3వ పార్టీగా శాస్త్రవేత్తల చే ఆ ఫ్యాక్టరీ నిర్మాణంతో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతాయన్న విషయం పరిశీలించి నివేదికను అందజేయాలని సైంటిఫిక్ బోర్డు ను కోరామన్నారు. త్వరలో వారు పరిశీలించి నివేదిక ఇస్తారని ఆమేరకు ఫ్యాక్టరీ నిర్మాణం గురించి అనుమతులు మంజూరు చేసే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. అజెండాలో ఫ్యాక్టరీ నిర్మాణ విషయం చేర్చలేదన్న విషయం గురించి మాట్లాడుతూ 2017రాష్ట్ర పారిశ్రామిక చట్టం ప్రకారం కౌన్సిల్ లేదా పంచాయతీల్లో ఫ్యాక్టరీల ఏర్పాటు గురించి చర్చించాల్సిన అవసరం లేదన్నారు. కేవలం ప్రజాభిప్రాయ సేకరణ మాత్రమే చేయాల్సి ఉంటుందన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చిన నివేదికలో రాష్ట్రంలోని పలు చోట్ల ఇలాంటి ఫెర్రో అల్లాయ్స్ కార్మాగారాల్లో ఉత్పత్తి అయ్యేఉద్గారాలకంటే చిన్న స్థాయి ఫ్యాక్టరీనే ఆత్మకూరు ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నట్లు , ప్రనమాదకరమైన పొల్యూషన్ ఉండదని తెలిపిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తాను ప్రజల పక్షం వహిస్తానన్నారు. కమీషనర్ ఎం.రమేష్‌బాబు మాట్లాడుతూ చార్‌కోల్, సిలికా, క్వార్ట్ ్జల మిశ్రమంతో తయారయ్యే ఫెర్రో అల్లాయ్స్ ఉత్పత్తుల అనంతరం విడుదలయ్యే వ్యర్థాలను రోడ్డు నిర్మాణ పనులకు ఉపయోగించుకోవచ్చన్నారు. అయినా ప్రజల సందేహాలను తీర్చేందుకు శాస్త్రీయ నివేదిక వచ్చే వరకు సంయమనం పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో అన్ని వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జువ్వలదిన్నెలో పోషక మాసోత్సవాలు



**బిట్రగుంట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలోని టెంకాయ చెట్లపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషక మాసోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. సెక్టార్ సూపర్‌వైజర్ కె.కోటేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి స్రవంతి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## సంక్షేమానికి నిర్వచనం జగనన్న పాలన



**సంగం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** భారదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని జడ్‌పిటిసి సభ్యురాలు రావుల లక్ష్మీ ప్రసంశించారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాను సారం వంగల్లు గ్రామంలోని వడ్డిపాళెంలో ఆమె గడగడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద్బంగా మాట్లాడుతు గడపగడపకు కార్యక్రమం అద్భుతమైనదని కొనియాడారు. ఈకార్యక్రమం ద్వారా అర్హులై వుండి కూడా సంక్షేమపథకాలు అందని వారిని గుర్తించి వారికి సంక్షేమపథకాలు వచ్చేలా చేయడమే ఈకార్యక్రమం యొక్క లక్ష్యమని అన్నారు. ప్రజలలు గడగడపకు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట వైసిపి నాయకులు రావుల ప్రసాద్‌గౌడ్, అగ్రికల్చర్ ఏఇ శ్రీహరి, వైసిపి నాయకులు మోహన్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## అక్టోబరు 2న మెగా ఉచిత వైద్య శిబిరం



**కావలి రూరల్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** పసుపులేటి సుధాకర్ ఛారిటబుల్ ట్రస్ట్ (పిఎస్ఆర్) ఆధ్వర్యంలో అక్టోబరు 2వ తేది పిఎస్ఆర్ ఛారిటబుల్ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ నాయుడు మాట్లాడారు. ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ జన్మదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు రమేష్ సంఘమిత్ర హాస్పిటల్, కావలి డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ సహాయ సహకారాలతో ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజలకు తన వంతు సహాయం చేయాలని పసుపులేటి సుధాకర్ వారి సతీమణి సుగుణమ్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో ఒంగోలు సంఘమిత్ర వైద్యశాల జనరల్ మెడిసన్ వైద్యులు డాక్టర్ ఐ.జీవన్‌రెడ్డి, వెన్నెముక వైద్యులు డాక్టర్ దుగినేని మహేష్‌కుమార్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పెనుబాకు వీరబ్రహ్మాయ్య, ఎముకల వైద్యులు డాక్టర్ పి.వెంకట రవీంద్రారెడ్డి, డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపీనాధన్, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ యం.లక్ష్మీషాలిని, గుండె వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ సి.హెచ్.వినయ్‌వినోద్‌బాబులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచితంగా మందులు, భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని కావలి నియోజకవర్గ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘమిత్ర హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివకుమార్, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి స్టేట్ కార్నర్ సమావేశం

**విడవలూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** రాష్ట్రంలో అధికార పార్టీ ప్రజా వ్యతిరేఖ విధానాలకు నిరసనగా బిజెపి రాష్ట్రమంతా ప్రజాపోరు స్టేట్ కార న్నర్ సమావేశం నిర్వహిస్తున్నట్లు విడవలూరు మండలం బిజెపి అద్యక్షులు కనుపర్తి నాగేంద్రబాబు తెలిపారు. మండలంలోని ఊటుకూరు, అన్నారెడ్డిపాళెం, జలగాలమ్మగుంట గిరిజన కాలనీ, విడవలూరు గ్రామం, పార్లపల్లి, తదితర గ్రామాలలో బిజెపి స్టేట్ కార్నర్ కార్యమ్రాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా నమామిగంగే రాష్ట్ర అద్యక్షులు మిడతల రమేష్, రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు మారం విజయలక్ష్మీ, జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, ఎస్‌టిమోర్చ జిల్లా అద్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, స్దానికులు పాల్గోన్నారు.

## విత్తన దుకాణాలు తనిఖీ చేసిన ఎడిఏ కన్నయ్య



**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని విత్తన షాపుల్ని కావలి ఎడిఎ కె.కన్నయ్య సిబ్బందితో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అమ్మకానికి వుంచిన వరి, మినుము, పత్తి విత్తనాలను పరిశీలించారు. స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అక్టోబరు మాసం నుంచి రబీ సీజన్ ప్రారంభమవుతుండటంతో రైతులకు అవసరమైన విత్తనాల నాణ్యతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించామన్నారు. రైతులు బిల్లులతో విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. అనుమతి లేని విత్తన కంపెనీ రకాలను అమ్మినా, రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరికలు చేశారు. గ్రామాలలో లైసెన్సు లేకుండా లూజు విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దన్నారు. లైసెన్సు కలిగిన డీలర్ నుండి రసీదు పొంది విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. బస్తాలకు వచ్చే ట్యాగ్ లను భద్రపర్చుకోవాలన్నారు. వరి విత్తనాల్ని నారుపోసుకునే ముందు మొలక శాతాన్ని పరిశీలించుకో వాలన్నారు. విత్తనాల కొనుగోలులో, నాణ్యతా ప్రమాణాలలో రైతులకు ఎటువంటి అనుమానాలు వచ్చినా వెంటనే వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు తెలిపారు.

## మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపిడీఓ



**కొడవలూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** కొడవలూరు మండల కేంద్రంలో దర్గా సంఘం వద్ద ఉన్న ప్రధమిక పాఠశాలలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగారెండో వవిడతమంజూరైన మరుగుదొడ్ల నిర్మాణమును ఎంపిడీఓ సుబ్రహ్మాణ్యం పరిశీలించారు. ఈకార్య క్రమంలో కొడవలూరు పంచాయితీకార్యదర్శి రాధకృష్ణ, ఇంజనీరు అసిస్టేంట్ శ్రీకాంత్ పాల్గోన్నారు.

## ప్రారంభమైన జగన్ పతనం



**నెల్లూరు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** ఎన్టీ రామారావుతో పెట్టుకుని జగన్ నీ పతనాన్ని నువ్వే కొని తెచ్చుకున్నావని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర బీసీ సాధికారిక సమితి కన్వీనర్ పిఎల్.రావులు హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని నర్తకి సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీని వైఎస్సార్ యూనివర్శిటీగా మార్చేందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు కప్పిర.శ్రీనివాసులు, కప్పిర.రేవతి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష జరిగింది. ఈ దీక్షకు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర బీసీ సాధికారిక సమితి కన్వీనర్ పిఎల్.రావులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు అందరూ ఉన్నతంగా ఎదగడానికి అవకాశం కల్పించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీ రామారావని కొనియాడారు. నేడు బీసీల పిల్లలందరూ డాక్టర్లుగా ఉన్నారంటే అది రామారావు చలవేనన్నారు. అన్ని సామాజిక వర్గాల వారి పిల్లలు కూడా ప్రస్తుతం డాక్టర్లు, ఇంజనీర్లుగా కొనసాగుతున్నారంటే ఆనాడు ఎన్టీఆర్ ఎంసెట్ విధానాన్ని తీసుకురావడమే కారణమన్నారు. అలాంటి మహోన్నతవ్యక్తి పేరును మార్చడం సరికాదని, ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. బీసీ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ రామస్వామికి వెంకటేశ్వరస్వామి మాలలు



**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్ ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మంచిగంటి రామస్వామికి శుక్రవారం వెంకటేశ్వరస్వామి పూలమాలలను బృందావనం కాలనీ వాసులు అందజేసి ధన్యవాదాలు తెలిపారు. కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి 11 రోజుల పాటు స్వామి వారికి అలంకరించే ప్రత్యేక పూలమాలలు డాక్టర్ రామస్వామి అందజేస్తున్నారు. దీంతో ఈ ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి వెంకటేశ్వరస్వామికి అలంకరించిన పూలమాలల్ని డాక్టర్ రామస్వామికి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మొగళ్ళపల్లి రాజా, బచ్చు తేజా, జి.వి.స్వామి, నల్లూరు నవీన్, బొగ్గవరపు మౌర్య యశ్వంత్, తదితరులు పాల్గొని డాక్టర్‌కు పూలమాలలు అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

## స్వచ్ఛ భారత్ కార్యసాధకులకు సత్కారం



**అల్లూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** అల్లూరు మండలంలోని అన్ని పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను శుక్రవారం అల్లూరు మండల బిజెపి అధ్యక్షులు కన్యాపూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సేవా పక్షోత్సవాలలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్ సహకారంతో స్వచ్ఛ భారత్ ఆశయ సాధన క్షేత్ర స్థాయి సాధకులైన పారిశుధ్య కార్మికులను సత్కరించి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచడంలో పారిశుధ్య కార్మికులది ప్రధాన పాత్ర అని వారిని సత్కరించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల బిజెపి ఉపాధ్యక్షులు కృష్ణసాయినాయుడు, బిజెపి నాయకులు తాళ్ళూరి నవీన్ కుమార్, దర్శిగుంట వాసు, అల్లూరు మల్లికార్జున్, చెనకాటి మధురెడ్డి, ఉంద్రాళ్ళ వెంకట్రావు, కూనపరెడ్డి సత్యం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## మొబైల్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభం



**వింజమూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** వింజమూరులోని కేంద్ర సహకార బ్యాంక్ శాఖ నందు మొబైల్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభించినట్లు బ్రాంచ్ మేనేజర్ రామనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తమ సహకార బ్యాంక్ శాఖ ద్వారా మెరుగైన సేవలను అందించాలనే ఉద్దేశంతో ఈ మొబైల్‌బ్యాంకింగ్‌సేవలను ప్రవేశపెట్టారన్నారు. తమ బ్యాంక్ ద్వారా గృహ, వ్యాపార, పొదుపు సభ్యులకు విరివిగా రుణాలను అందిస్తున్నా మన్నారు. తమ శాఖ ద్వారా సులభపద్ధతిలో రుణాలను అందిస్తామన్నారు. డిపాజిట్లు స్వీకరణ, లాకర్ సౌకర్యం కూడా ఉందన్నారు. కావున ఖాతాదారులు బ్యాంక్ సేవలను మరింతగా వినియోగించుకోవాలని కోరారు .

## పొదలకూరులో ఐల్‌పిసి ఏజెంట్ల ధర్నా



**పొదలకూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలో తమ డిమాండ్ల సాధనకోసం ఎల్‌ఐసి ఏజెంట్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో 5 మండలాలకు చెందిన లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ యాక్షన్ కమీటి సభ్యుల ఆద్వర్యంలో పొదలకూరు ఎల్‌ఐసి కార్యాలయం ఎదుట ఈ ధర్నా నిర్వహించారు. ఈ యూనియన్ అద్యక్షులు ఎగ్జి క్యూటివ్ కమీటి మెంబర్ చిన మాలకొండారెడ్డి పాలసి దారుకలకు బోనస్ పెంచాలని పాలసీలపైన ఇచ్చే రుణాలపై వడ్డీ తగ్గించాలని పాలసిదార్లు ప్రీమియంపై జిఎస్‌టి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏజన్సీ గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని, హెల్త్ మెడిక్లైమ్ సర్వీస్‌లో ఉన్నంత కాలం కొనసాగించాలని పాలసీ బాండ్లు పాత పద్దతిలోనే ఇవ్వాలని కోరారు. ఈ దర్నాలో పొదలకూరు, రాపూరు, చేజర్ల, కలువాయి, సైదాపురం మండలాలలకు చెందిన 70 మంది ఏజెంట్లు పాల్గోన్నారు.

## నకిలీలోన్ యాప్‌లతో జాగ్రత్త



**వింజమూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** దేశంలో జరుగుతున్న మోసపూరిత నకిలీ యాప్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని , ఎవరైనా లోన్‌యాప్‌ల వలన మోసానికి గురైతే 1930నెంబర్‌కు ఫోన్ చేయాలని, వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కలిగిరి సిఐ సాంబశివరావ్, వింజమూరు ఎస్ఐ జంపానికుమార్‌లు సూచించారు. శుక్రవారం వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీలో ప్రజలకు నకిలీ లోన్‌యాప్స్ పట్ల అవగాహనాకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సులువుగా రుణాలు ఇస్తారని ఆశతో అవసరాల నిమిత్తం విద్యార్థులు, వ్యాపారులు, ప్రజలు ఈ లోన్‌యాప్‌లకు ఆకర్షితులవుతున్నారన్నారు. రుణాలు తీసుకున్నాక అధికవడ్డీ, వివిధ రకాల చార్జీల పేరుతో యాప్ ప్రతినిధులు రుణగ్రహితుల నుండి అధికమొత్తంలో నగదును వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు అందుతు న్నాయన్నారు. లోన్‌యాప్ ద్వారా రుణాలు పొందిన వారు చెల్లింపు సమయంలో యాప్ నిర్వాహకులు దారుణంగా వ్యవహరిస్తున్నారని, రుణగ్రస్తుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి దాన్ని దుర్వినియోగం చేసున్నారన్నారు .రుణగ్రస్తుల నుండి సేకరించిన ఫోటోలను మార్ఫింగ్ చేసి అశ్లీలమైన ఫోటోలు, వీడియోలు తీసి రుణగ్రస్తుల ఫోన్‌కాంట్రాక్ట్ నెంబర్లకు పంపుతామని బెదిరిస్తున్నారని కావున ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇప్పటికే ఎవరైన ఆన్‌లైన్ మోసానికి గురై ఉంటే వెంటనే సమాచారాన్ని తమకు తెలియజేస్తే పోగొట్టుకున్న నగదును తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత రోజుల్లో మన ప్రమేయం లేకుండా ఫోన్‌కు లింకులు, మెసేజ్‌లు, ప్రకటనలు రావడం అవి నొక్కగానే మన వ్యక్తిగత సమాచారం , ఆధారనెంబర్, బ్యాంక్ అకౌంట్ వివరాలు యాకర్స్ చేతికి వెళతాయన్నారు. దీంతో ఆన్‌లైన్ మోసగాళ్ళు బ్యాంక్‌లోని మన నగదును కొట్టేస్తారన్నారు. కావున మనం పూర్తి అప్రమత్తతతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్ పద్మసేన, గ్రామస్తులు పాల్గొన్నారు .

## పౌరవహక్కులపై అవగాహన



**ఉదయగిరి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం తిరుమాలపురం గ్రామ పంచాయితీలోని ఎస్‌టి కాలనీలోపౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డి అద్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యకలిగి ఉన్నప్పుడే అన్ని రంగాలలో ముందుంటారని ప్రతి ఒక్కరు విద్యనభ్యసించాలనిఅభ్యసించే విధంగా తల్లిదండ్రులు పిల్లల్ని తీర్చిదిద్దాలని తెలిపారు. గిరిజనులు విద్య, ఉపాధీఅన్ని రంగాలలో ముందుండాలని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా సమాజంలో సమానత్వం కలిగి ఉండాలన్నా విద్య తప్పనిసరి అని అప్పుడే విజయం సాధించవచ్చునని తెలిపారు. అనంతరం గిరిజనుల నుండి వచ్చిన అర్జీలను అక్కడిక్కడే పరిష్కరించారు. అందరు ఏలాంటి కుల వివక్షతలు లేకుండా ఉండాలని వివక్షతలు తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను వెంటనే కలవాలని ఆయన తెలిపారు. ఈకార క్రమంలో మండల ఎంపిడిఓ హైజాక్ ప్రవీణ్, సర్పంచ్ కొల్లి బోయిన కృష్ణా, పంచాయితీ కార్యదర్శి ఆవుల వెంకటరమణయ్య, విఆర్ఓ దయానా, సచివాలయ సిబ్బంది, మండలస్దాయి అధికారులు పాల్గోన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



**పొదలకూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పొదలకూరు తహసిల్దారు ఐఎస్ ప్రసాద్, ఎస్ఐ ఖరిముల్లా సూచి ంచారు. మండలంలోని చాటగుట్ల గ్రామంలో శుక్రవారం జరిగిన సివిల్ రైట్స్‌డే కార్యక్రమంలో వారు మాట్లాడారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతోపాటు సమస్యలపై స్పందించాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాల వివరాలు తెలుసుకోవాలని సక్రమంగా అందెలా చూడాలని అన్నారు. కుల ధృవీకరణ పత్రాల జారిలో సమస్యలు ఏమైనా ఉన్నాయా, కులదూషణలో జరుగుతున్నాయా లేదా చట్టాం అమలు జరుగుతుందా లేదా ? ఎంతమందికి చట్టాలపైన అవగాహన వుంది అనే అంశాల గురించి సమావేశంలో పాల్గోన్న వారి వద్ద నుండి అధికారులు తెలుసుకున్నారు. దిశాయాప్‌పై అధికారులు అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న వారికి దిశాయాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలకు బాలికలకు దిశాయాప్ ఉంటే పోలీసులు పక్కనే ఉన్నట్లు అని ఎస్ఐ వివరించారు. ఎస్ఓఎస్ నొక్కిటే నిమిషాలలో పోలీసుల నుండి సహాయం అందుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఆర్‌రై నవీన్ పాల్గోన్నారు.

## సెబ్ కార్యాలయంలో వాహనాల వేలం



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఇటీవల పలు దాడుల్లో సీజ్ చేసిన 4 మోటార్ సైకిళ్లను బహిరంగ వేలంపాట నిర్వ హించారు. ఈ సందర్భంగా సెబ్ ఈఎస్ కృష్ణకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సీజ్ చేసిన నాలుగు వాహనాలను బహిరంగంగా పారదర్శకంగా వేలంపాట వేయడం జరిగిందన్నారు. హెచ్చు పాట పాడిన వేలంపాట దారుడికి ఈ మోటార్ సైకిళ్లను స్వాధీనం చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పండగ సీజన్‌లో ఎక్కడైనా అక్ర మంగా సారాయి కాచినా, అక్రమ మద్యం అమ్మినా అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తోలుతున్న వారిపై నిఘా పెడుతున్నామన్నారు. ఈ మేరకు ఎస్సైలకు కూడా పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. రానున్న నవంబర్ నెలలో సీజ్ చేసిన 21 వాహనాలను బహిరంగంగా వేలంపాట వేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్సైలు శ్రీధర్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## ఇదే స్ఫూర్తితో పనిచేయండి



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పనిచేస్తే విజయం తథ్యమని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. కో వూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి శుక్రవారం విజయవాడలో చంద్రబాబుతో ముఖాముఖి చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై, ప్రజా సమస్య లపై మీరు చేస్తున్న పోరాటం బాగుందని, ఇదే స్ఫూర్తిని నిరంతరం చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రానున్న ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గంలో టీడీపీ తప్పకుండా గెలవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మాజీ సీఎంను బొకేతో సత్కరించారు.

## సాయి మందిరంలో లలితా అమ్మవారి అలంకరణ



**బిట్రగుంట, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** బోగోలు రాజా వీధిలోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో శుక్రవారం శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని లలితాదేవి అలంకరణతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయి సేవకులు ఆధ్వర్యంలో తీర్ధ ప్రసాదాల పంపిణీ కార్యక్రమం జరిగింది.

## సంతానలక్ష్మీ అలంకారంలో కామాక్షితాయి



**సంగం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** మండలకే ంద్రమైన సంగంలోని శ్రీ సంగమేశ్వరస్వామి, కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు సంతానలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గోని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు .కార్య క్రమాలను ఆలయ కమీటి పర్యవేక్షించారు.

## కావలి శివాలయంలో లలితా త్రిపుర సుందరిదేవి అలంకారం



**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసియున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వ రస్వామి (కావలి శివాలయం) ఆలయంలో నవరాత్రి ఉత్స వాల సందర్భంగా శుక్రవారం లలితా త్రిపురసుందరీదేవి అలంకారాన్ని భక్తులు దర్శించుకొని తరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు అభిషేకోత్సవములు, నవకలశార్చన, జపము, నవావర్ణార్చన, శ్రీసూక్త హోమం, ధాన్య హో మం, బలిహరణ, దేవీ ఆలయఉత్సవాలు వైభవంగాజరి గాయి. కావలి శివాలయం వంశపారంపర్య ప్రధాన అర్చకులు ఎ.ఆర్.ఎస్.శశిధర్‌గురుకుల్ ప్రత్యేకఅలంకారాలు నిర్వహించిభక్తులకు సౌకర్యాలు కల్పించితీర్ధప్రసాదాలు అందజేశారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన జగన్నాథం మృదుల



**సంగం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని పులగం మల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన జగన్నాథం వెంకటనరయ్య కుమార్తె జగన్నాధం మృదుల ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మృదులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## గాయత్రీదేవి అలంకారంలో అన్నపూర్ణాదేవి



**వింజమూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** వింజమూరులోని శ్రీగంగా అన్నపూర్ణసమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి అన్నపూర్ణాదేవి గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . ఉభయకర్తలుగా కొండాగరుడయ్య, రామచంద్రయ్య, కొండా చలమయ్య, వెంకట్రామయ్య, కృష్ణయ్య కుటుంబ సభ్యులు కొండా వెంకటేశ్వర్లు – వీరకుమారి దంపతులు, కొండా రమణాజీ–సుభద్రాదేవి దంపతులు, కొండా వెంకటప్రసాద్–ఉషాపద్మ దంపతులు, కొండా శ్రీనివాసులు–వాసవి దంపతులు, కొండా కళ్యాణచక్రవర్తి–ప్రతిభ దంపతులు , కొండా వెంకటేశ్వర్లుబాబు–సుధారాణి దంపతులు, కొండా రామచంద్రరావ్–సౌజన్య దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. గురువారం సాయంత్రం పొన్నూరు ప్రకాష్ నివాసం వద్దనుండి మేళతాళాలు, భాజాభజంత్రీల నడుమ ఉభయాన్ని శివాలయానికి అమ్మవారి దగ్గరకు తీసుకెళ్ళారు. ఈసందర్భంగా ఆలయఅర్చకులు గాయత్రీమంత్రానికి మించిన మంత్రం లేదని , తల్లిమించిన దైవం లేదని శాస్త్రాలు చెబుతాయన్నారు . అమ్మవారిని స్మరించుకుంటే అష్టఐశ్వర్యాలతోపాటు సకల ధురిత ఉపద్రవాలు తొలుగుతాయన్నారు, బ్రహ్మజ్ఞానం సిద్ధిస్తుందన్నారు. గాయత్రీ మంత్ర వేదపారాయణం చేయడం ఉత్తమమన్నారు. అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఊరేగించారు.

## లక్ష్మీదేవి అలంకారంలో పార్వతీమాత



**జలదంకి, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** స్థానిక జానకీరామలింగేశ్వరస్వామి ఆలయంలో దశరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు కుందుర్తి సతీష్‌శర్మ విశేషపూజలు నిర్వహించారు .మహాలక్ష్మి సహస్రనామం పఠించి హారతులిచ్చారు. తీర్ధప్రసాదాలు అందజేశారు. లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రివేళ భక్తులు ఏర్పాటు చేసిన భజన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకునింది. ఉభయదాతలుగా పదకమూరి శ్రీనివాసులు దంపతులు వ్యవహరిరారు.

## శ్వేత కమలాలతో హోమం ద్వారా సరస్వతీ అనుగ్రహం



**రాపూరు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** దేవి నవరాత్రులలో తెల్లని కమలాలతో సరస్వతీదేవికి పూజ చేయడం ద్వారా సరస్వతీదేవి అనుగ్రహం కలిగిస్తుందని భగవతీ కరుణామయి శ్రీ విజయేశ్వరదేవి తెలిపారు. దేవి నవరాత్రులలో ఐదో రోజు అయిన లలితా పంచమి సందర్భంగా ప్రత్యేకంగా శ్వేత కమలాలతో సరస్వతీ హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన లలితా సహస్ర నామపారాయణం నిర్వహించారు. సాయంత్రం శ్రీలలితాంబికాదేవికి విజయ చాముం డేశ్వరీ అలంకారం నిర్వహించి పెద్ద శేషవాహనంపై ఆశ్రమంలో క్షేత్రోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పి రేవతమ్మ, పి విజయ్‌భరత్, పి విజయ్‌గోకుల్, పెద్దఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## పేద విద్యార్థుల చదువుకై లక్షరూపాయల విరాళం



**మర్రిపాడు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** మండలంలోని కదిరినాయుడుపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దుంపల లక్ష్మయ్య పేద పిల్లల చదువుకై లక్షరూపాయల విరాళాన్ని కదిరి నాయుడుపల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌కు ప్రవాస భారతీయుడు రామిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ విరాళాన్ని గ్రామంలోని పేద విద్యార్థుల అభ్యున్నతికై వినియోగించనున్నారు. ఈసందర్భంగా దుంపల లక్ష్మయ్య మాట్లాడుతూ తాను 10వ తరగతి పూర్తయిన తర్వాత ఆర్థికస్థోమత లేక చదువు మానివేసిన తరుణంలో కదిరినాయుడుపల్లికి చెందిన ప్రవాస భారతీయుడు శ్రీనివాసులురెడ్డి, వారి సోదరులు తన చదువుకు అయిన మొత్తాన్ని తామే భరించి ఉన్నత చదువులు చదివించి మంచి భవిష్యత్తును అందించారని వారి స్ఫూర్తితో నాలాంటి విద్యార్థులు మంచి చదువులు చదవాలనే సదుద్దేశంతో లక్షరూపాయలు పేద విద్యార్థుల సంక్షేమం కోసం అందజేస్తున్నానని, తన చదువుకు సహకరించిన రామిరెడ్డి ఓబులురెడ్డికి, వారి సోదరులకు తాను జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ప్రవాసభారతీయుడు శ్రీనివాసులురెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, సుజాతమ్మ, చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ బంకా శ్రీధర్‌రెడ్డి, ఎంఆర్‌జి రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు కర్యావుల రమణయ్య, రామాయణం శ్రీనివాసులు, అన్నం శ్రీనివాసులు, మురళి, విజయభాస్కర్‌రెడ్డి , రత్నయ్య, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ చేయూత చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**అల్లూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** అల్లూరు టిటిడి కళ్యాణమండపంలో నిర్వహించిన వైఎస్ఆర్ చేయూత కార్యక్రమానికి శుక్రవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హాజరై వైఎస్ఆర్ చేయూత చెక్కును అక్కచెల్లెమ్మలకు అందజేశారు. ముందుగా వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నుండి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఎయంసి మాజీ చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, అల్లూరు మండలంలోని పార్టీ నాయ కులు, కార్యకర్తలు ర్యాలీగా టిటిడి కళ్యాణమండపానికి చేరుకున్నారు. అక్కడ పొదుపు సంఘాల వివోఎలు పూలతో స్వాగతం పలికారు. వైఎస్ఆర్ చేయూత కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నవరత్న పథకా లలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలు 45 నుండి 60 సంవత్సరాలు లోపు వారికి వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా వరుసగా మూడో విడత ఒక్కొక్కరి ఖాతాలో 18 వేల 500 రూపాయల వంతున రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి బటన్ నొక్కి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. మం డలంలో 3వేల 24 మంది అక్కచెల్లెమ్మలు వైఎస్ఆర్ చేయూత ద్వారా లబ్ది పొందారన్నారు. రాష్ట్ర ప్రభు త్వం వాగ్దానం చేసిన ప్రతి పథకాన్ని అమలు చేసి మాట తప్పని మడమ తిప్పని జగన్మోహన్‌రెడ్డి నాయ కత్వాన్ని అందరూ స్వాగతిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అక్కచెల్లె మ్మలకు పిలుపునిచ్చారు. ఎయంసి మాజీ చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి, కావలి ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ శ్రీరామకృష్ణ, కమిషనర్ పణికుమార్, ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, ఎపియం ప్రసాద్, అల్లూరు మండల వైసిపి నాయకులు సామంతుల సురేష్‌రెడ్డి, బీద రమేష్‌యాదవ్, మేడా కృష్ణారెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, పెనుబోలు సుధీర్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, జాంబి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పొదుపు సంఘాల వివోఎలు, వైఎస్ఆర్ చేయూత లబ్దిదారులు పాల్గొన్నారు.

## చేయూత సభాప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**వింజమూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** వింజమూరు మండల కేంద్రంగా శని వారం నియోజకవర్గ స్థాయి పొదుపు మహిళలకు 3వ విడత వైఎస్ఆర్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమ బహిరంగ సభ పనులను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి స్థానిక వైసిపి నేతలతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలు ఆర్థిక సుస్థిరత సాధిం చాలనే ఉద్దేశంతో అనేక పథకాలను అక్కచెల్లెమ్మలకే అందజేస్తున్నారన్నారు. అందులో భాగంగా వైఎస్ ఆర్ చేయూత ద్వారా ఇప్పటికే రాష్ట్రంలో రెండుదపాలు అర్హులందరికీ అందించారన్నారు. 3వ విడత చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం వింజమూరులో పెద్ద ఎత్తున నిర్వహిస్తారన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅ తిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీచైర్మెన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు లు హాజరవు తారన్నారు. ఈకార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బయపురెడ్డి విజయ కృష్ణారెడ్డి, నీలం సంజీవరెడ్డి, ఎం.రాజారాంరెడ్డి, దాదిబత్తిన గురవారెడ్డి, భోజనపు గోపి, సూరం వెంకటేశ్వ రరెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్ అక్కి భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఒ స్వరూపరాణి, ఎస్ఐ జంపానికుమార్, దుత్తలూరుఎపిఎం శ్రీనివాసరావ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను మానుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్య బాగలేకపోయినా కోవూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సక్రమంగా చేపడుతున్నా ఓ ఛానెల్, ఓ పత్రిక తమ ఇష్టానుసారంగా రాయడం తనకెంతో బాధ కలిగించిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరులోని గుమ్మలదిబ్బ గ్రామంలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇటీవల ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్రంలో 27 మంది ఎమ్మెల్యేలు తమ సూచనల ప్రకారం తిరగలేదని, వారి పేర్లు ప్రకటిస్తే అందులో తన పేరు లేకపోయినా కావాలనే తనను ఇబ్బందులకు గురి చేయాలనే ఉద్దేశంతో ఆ ఛానెల్, ఆ పత్రిక తన పేరును రాయడం జరిగిందన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి సూచనలతో అధికారులు , ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వారితో చర్చించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యం సహకరించడకపోయినా ముఖ్యమంత్రి చెప్పిన ఈ కార్యక్రమాన్ని తూచా తప్పకుండా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుంటే తమపై ఇటువంటి అసత్య ప్రచారాలు చేయడం ఎంతవరకు సబబన్నారు. ఇప్పటికైనా ఆ అధినేత తమ తీరు మార్చుకోవాలన్నారు. ఈ 27 మంది పేర్లలో కొవ్వూరు నియోజకవర్గానికి చెందిప తానేటి వనిత పేరు ముఖ్యమంత్రి ప్రకటిస్తే అది కాదని తన పేరును ప్రనకటించడం ఎంతవరకు సబబన్నారు. ఆ ఛానెల్ అధినేత బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పసుపు కొనుగోలు చేశారు-నగదు ఇవ్వడం మరిచారు



**ఉదయగిరి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** ఉదయగిరి మెట్ట ప్రాంత రైతుల నుండి పసుపు పంటను కొనుగోలు చేసి నగదు ఇప్పటివరకు చెల్లించలేదని ఏపి రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయశాఖ ఏడిఏ కార్యాలయం ఎదుట మండల రైతులతో ఆయన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వ్యవసాయ మార్కెటింగ్ ద్వారా మెట్ట ప్రాంత రైతుల నుండి పసుపు కొనుగోలు చేసి రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు రైతులకు నగదు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అధిక ప్రవేటు వడ్డీలతో నగదు తెచ్చి పొద్దుతిరుగుడు పంటలు వేసిన రైతులు పంట చేతికి రాక నకిలీ విత్తనాలతో దివాలా తీశారని దుయ్యబట్టారు వెంటనే నకిలీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీ దుకాణ యజమానుల నుండి రైతుకు నగదు అందెలా చర్యలు చేపట్టి అప్పుల ఊబిలో చిక్కుకొని పోయిన రైతులు ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. ఇప్పటికైన చేతికి వచ్చిన సజ్జపంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుండి పంటను కొనుగోలు చేసి దళారులనుండి రక్షించాలని కోరా రు. వెంటనే ప్రభుత్వం మెట్ట ప్రాంత రైతుల ఇబ్బందులను గుర్తించి పరిష్కారం చూపాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పట్టణ సిపిఎం నాయకులు ఫరిద్దీన్‌భాషా, మండల రైతులు పాల్గోన్నారు.

## గజలక్ష్మిగా మహాలక్ష్మి అమ్మవారు



**చేజర్ల, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేజర్ల మండలం బోడిపాడులో వేంచేసి యున్న మహాలక్ష్మి అమ్మవారు 5వరోజున గజలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. గత నాలుగురోజులుగా రోజు ఒక అవతారంలో భక్తులు అమ్మవారిని కొలిచారు. శుక్రవారం గజలక్ష్మి అలంకారంలో పూజలు నిర్వహించారు. ఉదయం పూజలు, అభిషేకాలు నిర్వహించారు . సాయంత్రం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా నేలటూరు శ్రీనివాసులురెడ్డి ఆయన సతీమణి మమతలు వ్యవహరించారు. ఆలయపూజారి భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. కుంకుమార్చన నిర్వహించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి , సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా మానిఫెస్టోలో చెప్పిన విధంగా ఇంటింటికీ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ కాలనీలో శుక్రవారం నుడా నిధులతో కోటి రూపాయలు వ్యయం చేసి నిర్మించిన డ్రైన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గుమ్మలదిబ్బ కాలనీలో ఊహించని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు వారి ఇంటి ముంగిటికే అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న జనవరి నెల నుంచి వృద్ధులకు, వితంతువులకు ఇచ్చే ఫించన్‌ను 250 రూపాయలు పెంచిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన గడపగడపకు ప్రభుత్వం ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి లక్ష నుంచి 10 లక్షల వరకు అందజేయడం జరిగిందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం రూపొందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేకధన్యవాదాలుతెలియజే సు_న్నామన్నారు. ఈ సందర్భంగా గ్రామ పొలిమేర నుంచి పూలవర్షంతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నుడా వైస్ చైర్మన్ చెన్నుడు , జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కిషోర్ సింగ్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు కె. మల్లికార్జున, కె. ప్రసాద్, చిరంజీవి, అంజన్‌రావు, విజయసేనారెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పి.విజయరెడ్డి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఏఈలు భాస్కర్‌రెడ్డి, జగదీష్, డీఈ హౌసింగ్, జగదీశ్వరి, డీఈ ఆర్‌డబ్ల్యూఎస్ లీలాప్రకాష్, ఏపీఎం వెంకటస్వామి, గ్రామసర్పంచ్ విజయమ్మ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, జుబేర్ బాషా, శివకుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## గజలక్ష్మీ ఆలంకారంలో వాసవీ కన్యకాపరమేశ్వరి



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే ఫీడర్సు రోడ్డులో వెలసియున్న వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆలయంలో ప్రధాన అర్చకులు బృం దావనం శ్రీనివాసులు దీక్షిత్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేక పూజను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కుల్లూరు నాగరాజు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. బుధవారం అమ్మవారు గజలక్ష్మీ ఆలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా గుడివాడ వెంకటసుబ్బరావు – పద్మజా దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా మహిళలు లలితసహస్రనామాపారాయణాన్ని భక్తిశ్రద్దలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఆలయ కార్యదర్శి ఎస్.రమేష్‌బాబు గుర్రం నవీన్‌కుమార్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, అనిల్ , ఎం.రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

## రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారంఅంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో వైభవంగా అలంకరించారు. ఆదివారం ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆదివారం అమ్మవారు రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమానికి ఉభయ కర్తలుగా జంగంవీధి గ్రామస్తులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహక కమిటీ అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్, తది తరులు ఉన్నారు.

## శ్రీలక్ష్మీదేవి అలంకరంలో రాజరాజేశ్వరి



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆల యాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఆలయంలో ప్రధాన అర్చకులు మనోహ ర్‌శర్మ ఆధ్వర్యంలో రుత్వికులు జీవీఎస్ఎన్ రుత్విక్ శర్మ ప్రత్యేకంగా పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. మంగళవారం అమ్మవారు శ్రీలక్ష్మీదేవి అలంకరణంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సంద ర్భంగా ఆలయంలో అమ్మవారికి పూలంగిసేవ, పల్లకిసేవ కార్యక్రమాలను కనుల పండువగా చేపట్టారు. ఈ కా ర్యక్రమానికి ఉభయ కర్తలుగా ఎన్.మోహన్‌రావు–సులోచనమ్మ దంపతులు, పచ్చిపాల నీరజమ్మకుటుంబ సభ్యులు వ్యవ హరించారు. ఆలయ దర్మకర్తలు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కు మార్‌రెడ్డి, స్వరూప్‌కుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నూతన సీఈఓను అభినందించిన ఉద్యోగులు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** జిల్లాపరిషత్ నూతన కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి.చిరంజీవిని జెడ్పీ అధికారులు, ఉద్యోగుల అభినందించారు. శుక్రవారం సీఈఓ ఛాంబర్లో చిరంజీవిని కలిసిన వారు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. జిల్లాపరిషత్ పరిపా లనాధికారులయిన షాలెట్, వాసుదేవరావు, కొండయ్య, సుబ్బారావు, ప్రభావతిబాయి, విజయరాణిలతోపాటు పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులయిన లక్కాకుల పెంచలయ్య, భోగ్య రమేష్, భీమిరెడ్డి తదితరులు నూతన సీఈఓను అభినందించడం గమనార్హం.

## వాసవీ ఆలయంలో

### విశేష పూజలు. ..కిక్కిరిసిన మహిళలు



**కావలి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో దసరా వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఆలయంలో విశేష పూజలు జరిగాయి. వాసవీ అమ్మవారి ప్రత్యేక అలంకారం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయ పూజారి సుబ్బు స్వామి అమ్మవారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ బాధ్యులు భక్తులకు సౌకర్యాలు కల్పించి తీర్ధప్రసాదాలు అందజేశారు.